PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 196 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శనివారం 13 జూలై 2024

## హిమాన్షును ఆశీర్వదించిన కేసీఆర్



5లో

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



3లో

## ఇంటింటికీ కుళాయి ద్వారా మంచి నీరు : డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో శుక్రవారం మంగళగిరిలోని తన నివాసంలో సమావేశం అయ్యారు. ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు గల అవకాశాలపై గ్రామీణ నీటి సరఫరాశాఖ మంత్రి హోదాలో సుదీర్ఘంగా చర్చించారు.గ్రామాలకు తాగునీరు అందించడమే తమ లక్ష్యమని పవన్ కల్యాణ్ ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలియజేశారు.గత ప్రభుత్వంలా నిధులను పక్కదారి పట్టించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ప్రపంచ బ్యాంక్ జలవనరుల విభాగం సలహాదారు రమేష్ ముకల్లా, మాథ్యూస్ ముల్లికల్ పాల్గొన్నారు.

# హైడ్రా విధి విధానాలపై సీఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సిటీ విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలను అందించేలా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) రూపుదిద్దుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు.జాతీయ విపత్తుల నిర్వహణ చట్టానికి అనుగుణంగా ఈ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. హైడ్రా వ్యవస్థాగత నిర్మాణం, విధి విధానాలపై మరింత అధ్యయనం చేసి కసరత్తు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.జీహెచ్ఎంసీతో పాటు, హెచ్ఎండిఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్తు, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకొని మరింత సమర్థంగా హైడ్రా పని చేసేలా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఇప్పుడున్న ఎన్? ఫోర్స్?మెంట్? విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాన్ని అందుకు అనుగుణంగా పునర్ వ్యవస్థీకరించాలని ఆదేశించారు.కొత్త విభాగంలో ఏయే స్థాయి అధికారులుండాలి.. ఎంత మంది సిబ్బంది ఉండాలి.. ఏయే విభాగాలపై వీరిని డిప్యుటేషన్పై తీసుకోవాలి.. అనే అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.జీహెచ్ఎంసీతో పాటు వివరాలు 2లో

## సింగరేణికి గుడ్ న్యూస్..



# బొగ్గు తవ్వకాలకు సహకరిస్తాం ఒడిశా సీఎం

**హైదరాబాద్,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** ఒడిశాలోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తికి ఒడిశా సీఎం సానుకూలంగా స్పందించారు.బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. అంతే కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులను ఆదేశించారు.నైనీ బ్లాక్లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం భట్టి విక్రమార్క.. అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు.2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు.అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఆరెకటికలకు కేటాయించాలి

- ఆరెకటిక సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల కార్ వెంకటేష్ (ఆర్కె)



2లో

## కవిత బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా

**ఢిల్లీ,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్పై విచారణను రోస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కవిత పాత్రపై సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే అంశం, సీబీఐ కేసులో బెయిల్ ఇచ్చే పిటిషన్పై విచారణను వాయిదా వేసింది.తదుపరి విచారణను రూస్ అవెన్యూ కోర్టు జూలై 22కి వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు జడ్జి కావేరి భవేజా తెలిపారు. సీబీఐ ఛార్జిషీట్లో తప్పులు ఉన్నాయని కవిత తరఫున సీనియర్ న్యాయవాది నితీశ్ రాణా వాదనలు వినిపించారు. ఛార్జిషీట్లో ఎలాంటి తప్పులు లేవని సీబీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.



## కాంగ్రెస్లో చేరిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే.

**హైదరాబాద్,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత ప్రకాశ్ గౌడ్ శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చారు. తన నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను పార్టీ మారుతున్నానని వెల్లడించారు. ప్రకాశ్ గౌడ్ తో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఉన్నారు.





## చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటాం

- వ్యవసాయానికే తొలి ప్రాధాన్యంఎంత అవకాశం ఉంటే అన్ని నిధుల కేటాయిస్తాం
- రైతుల మేలు కోసమే అభిప్రాయసేకరణ
- రాజకీయ పార్టీల నుంచి కూడా వినతులు తీసుకుంటాం
- అసెంబ్లీలో చర్చించి, రైతు భరోసాకు విధివిధానాలు రూపొందిస్తాం
- వనపర్తి రైతు భరోసా వర్క్ షాప్లో మంత్రి తుమ్మల

**మహబూబ్నగర్,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వనపర్తి కలెక్టరేట్లో రైతు భరోసా విధివిధానాలపై రైతుల నుంచి అభిప్రాయసేకరణకు రైతు భరోసా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

### వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం

వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత అవకాశం ఉంటే అంత ఎక్కువ నిధులు వ్యవసాయరంగానికి కేటాయిస్తామన్నారు. రైతు భరోసా పథకం పేద, సన్నకారు రైతులకు ఆదుకునే విధంగా విధివిధానాలు రూపొందించాలని, ఎక్కడో నాలుగు గోడల మధ్య ఉండి రూపకల్పన చేయకుండా ప్రజాక్షేత్రంలో రైతులు అభిప్రాయాలు సేకరిస్తున్నామని అన్నారు. రైతులు అందరూ నిర్భయంగా తమ అభిప్రాయాలను వివరాలు 2లో

# హైడ్రా విధి విధానాలపై సీఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుందని, పని విభజనకు వీలుగా సిటీలో ఇప్పుడున్న జోన్ల తరహాలో భౌగోళిక పరిధిని నిర్దేశించాలని సీఎం సూచించారు. అవసరమైతే హైడ్రాకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోగా ముసాయిదా తయారు చేయాలని చెప్పారు. హైడ్రా ఏర్పాటు, సంబంధిత విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రాపాలీ, జీహెచ్ఎంసీ ఈవీడీఎం కమిషనర్ రంగనాథ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. విపత్తుల నిర్వహణతో పాటుగా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, చెరువులు, నాలాల కబ్జాలకు అడ్డుకట్ట వేయటం, ఆక్రమణలను తొలిగించటం, అక్రమ నిర్మాణాలు, నిబంధనలను పాటించని ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, ప్రకటనల తొలిగింపు, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, విద్యుత్తు సరఫరాలో హైడ్రా కీలకంగా వ్యవహరించేలా విధులు అప్పగించాలని సీఎం చెప్పారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్?మెంట్?, మున్సి పల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగింపు, అపరాధ రుసుము వసూలు బాధ్యతను హైడ్రాకు బదలాయించాలని అన్నారు. నాలా లు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినంగా ఉండేలా అధ్యయనం చేయాలని సూచించారు.

# రైల్వే ప్రయాణికులకు అలర్ట్

**హైదరాబాద్,జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 1 నుంచి పలు రైళ్ల టైమింగ్స్ లో మార్పులు చేసినట్లు ప్రకటించింది.నాలుగు రైళ్ల ప్రయాణ సమయాలు, వేళలను మారుస్తున్నట్లు దక్షిణ మధ్య(ద.మ) రైల్వే ప్రకటించింది. వీటిలో సింహపురి, పద్మావతి, నారాయణాద్రి, నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి.

### కొత్త షెడ్యూల్ ప్రకారం

సికింద్రాబాద్-గూడూరు మధ్య నడిచే సింహపురి ఎక్స్‌ప్రెస్(12710)లో గమ్యస్థానం చేరేందుకు ప్రస్తుత ప్రయాణ సమయం 10.35 గంటలు. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి రాత్రి 11.05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9.40కి గూడూరు చేరుతుంది. సవరించిన ప్రయాణ వేళల ప్రకారం రాత్రి 10.05 గంటలకు సికింద్రాబాద్‌లో ప్రారంభమై ఉదయం 8.55 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుంది. అంటే ప్రయాణ సమయం 10.50 గంటలకు పెరగనుంది. ఇదివరకటి సమయంతో పోల్చితే సికింద్రాబాద్ నుంచి గూడూరుకు చేరుకోవడానికి అదనంగా 15 నిమిషాలు పడుతుంది. ఈ రైలు విజయవాడకు వేకువజామున 4.30కి బదులుగా 3.35కి చేరుతుంది.సికింద్రాబాద్-తిరుపతిపద్మావతి ఎక్స్‌ప్రెస్(12764) ప్రయాణ వేళలు గూడూరు స్టేషన్ నుంచి మారనున్నాయి. గూడూరుకు తెల్లవారుజామున 4.43కి బదులుగా 4.19కి చేరుకుంటుంది. తిరుపతి స్టేషన్‌కు ఉదయం 7.15కి బదులు 6.55కి చేరుకుంటుంది. ప్రయాణ సమయం 4 నిమిషాలు పెరగనుంది.లింగంపల్లి-తిరుపతి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ (12734) సాయంత్రం 6.25కి బదులుగా సాయంత్రం 5.30కి బయల్దేరనుంది. తిరుపతికి ఉదయం 7 గంటలకు బదులుగా 5.55 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణ సమయం 12.35 గంటల నుంచి 12.25 గంటలకు తగ్గనుంది. ఈ లెక్కన ప్రయాణికులకు 10 నిమిషాల సమయం ఆదా అవుతుంది.ఏపీలోని నర్సాపూర్ నుంచి మహారాష్ట్రలోని నాగర్‌సోల్‌కి వెళ్లే నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్(17231) ప్రయాణ సమయం 10.30 నుంచి 9.40కి తగ్గనుంది. ప్రస్తుతం ఉదయం 11.15కి బయల్దేరి తర్వాత రోజు ఉదయం 9.45కి చేరుకుంటుండగా కొత్త సమయం ప్రకారం రాత్రి 9.50కి బయల్దేరి ఉదయం 7.30కి చేరుకుంటుంది.



# నేడు నాటిన మొక్కే రేపటి పచ్చని చెట్టు

- మొక్క నాటిన కౌన్సిలర్ మంగళపురి
- వన మాహొత్సవానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ వాసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాల్గవ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ ఆధ్వర్యంలో వన మహొత్సవ కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా మంగళపురి వెంకటేష్ మొక్క నాటారు. అనంతరం అయన మాట్లాడుతు నల్గొవ వార్డు ప్రతి వీధి లోని యూవజన సంఘాలను చైతన్య పరిచి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియ చేస్తూ వారు బౌషతలో ఎక్కడ ఉన్న ఈ కార్యక్రమలను చేపట్టాలని ప్రోత్సహిస్థాను. అని చెప్పుకుంటు మన పిల్లలకు ఆస్తులు కాదు ఇవ్వాల్సింది ప్రకృతిని అన్నారు, ఈ వన మహొత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వచ్చిన చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాతు వర్షాకాలం మొదలైంది ఈ వన మహొత్సవ



కార్యక్రమం ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటండి మన దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కొన్నికొన్ని లక్షల మొక్కలు ఔతాయి వాటి బాధ్యత కూడ మిరే తీసుకోండి, మీ ఇంట్లో మీ పిల్లలను ప్రయోజకులు అయ్యేవరకు ఎలా చూసుకుంటారో ఈ చెట్లను కూడ అలాగే చూసుకోవాలి. అని అన్నారు. మనం కరోనా సమయం లో ఎలా అందరికి మోటివేషన్ ఒక యుద్ధం ల చేసి మనుషుల ప్రాణాలు ఎలా కాపాడమో ఈ చెట్లను కూడ అలానే పెంచాలి అని అన్నారు, వీరితో పాటు కౌన్సిలర్స్ భూక్యా నాను నాయక్, కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్,కొత్త భాస్కర్ గౌడ్,



రామారం శ్రీహరి గౌడ్, మున్సిపల్ కమిషనర్ గారు, వార్డ్ అధ్యక్షులు ఎస్కె బకర్, మౌలా, సూపర్ వైజర్లు మరియు కాలనీ వాసులు పాల్గొని చెట్లను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు గృహ సరుకులు పంపిణి చేశారు.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఆరెకటికలకు కేటాయించాలి

- ఆరెకటిక సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల కార్ వెంకటేష్ (ఆర్కె)

**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అరెకటికలు 20 లక్షల మందికి గా పైగా ఉంటారని, అయినా రాజకీయ పార్టీలు, నాయకులు వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని పార్టీ కార్యకర్తలు గానే చూస్తూ, అవసరానికి వాడుకునే బానిసలుగా చూసాయే తప్ప, ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయలేదని, ఇప్పటికైనా ఆరెకటికల కులస్తులను గుర్తించి, రాబోయే గవర్నర్ కోటాలో ఆరెకటికలకు ఎమ్మెల్సీ కేటాయించాలని ఆరెకటిక సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకర్ వెంకటేష్ (ఆర్కె) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని, ఆర్కే వెంకటేష్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు అన్ని వర్గాల కుల సంఘాలకు, కులస్తులకు గత ప్రభుత్వాలు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని గుర్తించి పదవులను ఇస్తూ వస్తోంది. అయితే మా ఆరెకటికలో కూడా విద్యావేత్తలు, సాహితివేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, సామాజిక రంగంలో సేవ చేసేవారు ఎంతోమంది ఉన్న, వారిని ఇప్పటివరకు ప్రభుత్వం గుర్తించలేదన్నారు. ఆరెకటికల తరఫున ఈసారి తప్పనిసరిగా ఎమ్మెల్సీగా గవర్నర్ కోటాలో అవకాశం ఇవ్వాలని ప్రధానంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని ఆర్కే వెంకటేష్ స్పష్టం చేశారు.

### గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఆర్కే వెంకటేష్‌కు అవకాశం ఇవ్వాలి

ఉపాధ్యాయుల సమస్యల పైన, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ.. అదేవిధంగా సామాజిక దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, అన్ని వర్గాలను ఐక్యంగా ముందుకు తీసుకువెళ్తూ.. ఉపాధ్యాయులు, సబ్బండ వర్గాల మద్దతు ఉన్న రావుల కార్ వెంకటేష్‌కు ఈసారి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ కేటా యించాలనిమేధావులు, సామాజికవేత్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.



# కలెక్టరేట్ ముట్టడి స్పందించిన ప్రత్యేక అధికారి

- వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ





**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 12,(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ లో ప్రభుత్వాలు మారూతున్నాయి కానీ మా విద్యార్థుల ఉపకార వేతానలు రావడం లేదు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం లో ఉపకార వేతనాలు, పీజు రియంబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలనీ జిల్లా ప్రత్యేక అధికారి కేశురాంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా విడుదల చేయడం లేదు.ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. తన పిల్లలు ఉన్నత చదువులకు పంపాలి అని విద్యార్థుల తల్లిదండ్రులు సర్టిఫీకెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి,తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా %ాఖీ×% జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.....స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు,వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కోన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదు. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలి. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25 శాతం చెల్లించాలి, అకడమిక్ ఇయర్ మధ్యలో 50 శాతం మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాలి. కానీ ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదు. ఫలితంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివే పరిస్థితి లేకుండా పోతుంది. విద్యార్థులు సర్టిఫీకెట్స్ కళాశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళు న్నారు .అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు అరుణ్, వంశీ, మనోజ్ సహాయ కార్యదర్శిలు కిరణ్, అవినాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సుబ్బు, బాలు, అజయ్, శ్రీనివాస్, తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు బ్లాక్ ఫిలిమ్ ఉంటే కేసు నమోదు.. ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**హైదరాబాద్,జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బ్లాక్ ఫిలిమ్ అద్దాలతో తిరిగే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగు రోజుల వ్యవధిలో 1007 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ వెల్లడించారు.వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకొని తిరగడంపై నిషేధం ఉందన్నారు. వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలున్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బ్లాక్ ఫిలిమ్‌ను తొలగించడంతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తున్నట్లు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

# చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించాలని సూచించారు.

### అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చ

రైతుల అభిప్రాయాలు తీసుకున్న త్వరాత, రాజకీయ నాయకుల అభిప్రాయాలు తీసుకుంటామన తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు.

### రెచ్చగొట్టే మాటలు తిప్పికొట్టాలి

రైతులను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడు తున్నారని, అలాంటి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. రైతు భరోసాపై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, లోక్‌సభ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి , కలెక్టర్ , వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం.. ఉక్కపోతకు ఉపశమనం..

**హైదరాబాద్,జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయ ంత్రం వర్షం కురిసింది. గత రెండు రోజుల నుంచి ఎండలు దంచికొడుతుండటంతో.. ఉక్కపోతతో నగర వాసులు ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం సాయంత్రం చల్లని వాతావరణం ఏర్పడింది. ఇక వర్షం కురియడంతో నగర వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగింది. గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, పేట్‌బషీరాబాద్, సుచిత్ర, జీడిమెట్ల, కొంపల్లి, సూరారంతో పాటు సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, బేగంపేట్, సనత్‌నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారా హిల్స్, ఉప్పల్, తార్నాక, హబ్సిగూడ ప్రాంతాల్లో వర్షం కురిసింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో అక్కడక్కడ వర్షం కురిసింది.



# ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం..

● మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారమని, భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే ప్రతి మనిషికి 5 మొక్కలు నాటడంతో పాటు మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం శివునిపల్లి గ్రామంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మన భవిష్యత్ తరాలకు అందించాల్సింది ఆస్తులు కాదు ప్రకృతిని, ప్రజల మనుగడకు చెట్లు ఉండాలని, అడవిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది అనే విషయాన్ని ఎవరు మర్చిపోకూడదన్నారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వనాల సంరక్షణ, పచ్చదనం పెంచేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు అని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మొక్కల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి. గ్రామ గ్రామాన పండ్ల చెట్లు, వేప చెట్టు ఎక్కువగా పెంచేలా చూడాలి. నా ఎంపీ ఫండ్స్ నుండి పాలిటెక్నిక్ కళాశాలకు అవసరమైన సహాయం అందిస్తాను. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడాలి. జనగమ జిల్లాలో ఉన్న 1% ఫారెస్ట్ ను 33% నికి పెంచుకోవాలి. ఈ ఏడాది కోటి ముక్కలు నాటే విధంగా జిల్లా కలెక్టర్, డీ ఎఫ్ ఓ ప్రణాళిక రూపొందించాలి. యుద్ధ ప్రాతిపదికన జనగాం జిల్లాలో అడవులను పెంచే కార్యక్రమం చేపట్టాలి. జిల్లాలోని మండల కాంప్లెక్స్ లతోపాటు, స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. పాలిటెక్నిక్ కళాశాలలో అడిషనల్ కోర్సులతో పాటు జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెడతాము. పాలిటెక్నిక్ కళాశాలలో త్వరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తాను. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్, డీఎఫ్ఓ లావణ్య, డిపిఓ అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ మొగులప్ప, ఆర్డిఓ వెంకన్న, కళాశాల ప్రిన్సిపల్ పోచయ్య, ఎంపీడీవో ఉమాదేవి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**హనుమకొండ ప్రతినిధి, జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కాకతీయ వైద్య కళాశాలలో ట్రైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య , కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేందర్, విశ్రాంత డిఎఫ్ఓ పురుషోత్తం , డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ లతో పాటు వైద్య విద్యార్థులతో కలిసి కేయంసి ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని వైద్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనగడ కోసం కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఒక యజ్ఞం లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపు నిచ్చారు. చెట్లను పెంచడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని వైద్య విద్యార్థులకు సూచించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలా ధారమనే విషయాన్ని గుర్తించి ప్రతి పౌరుడు మొక్కలను నాటాలని సూచించారు. కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సవాల్ గా స్వీకరించి వన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెయంసి జూనియర్ డాక్టర్ల సంఘం ( జూడా) అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెడికల్ స్టూడెంట్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్విని నవదీప్, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

# కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి

● సెప్టెంబర్ 9న ప్రారంబించేందుకు చర్యలు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా కవి కాళోజి కళాక్షేత్రాన్ని కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి పనులను పరిశీలించారు. హనుమకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను శుక్రవారం కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9లోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో శంకుస్థాపన చేసి తొమ్మిదేండ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళా క్షేత్రం నిర్మాణ పనుల పై సిఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి పెట్టారని, సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళా క్షేత్రాన్ని ప్రారంబించాలని ప్రత్యేక దృష్టి పెట్టామని, జీ ప్లస్ ఫోర్ మాడల్ లో నిర్మిస్తున్న క్షేత్రంలో ఒక్కో అంతస్తులో ఒక్కో ప్రత్యేకత ఉండేలా జరుగుతున్న సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం, ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, పార్కింగ్ పనులను మరియు గ్రౌండ్ ఫ్లోర్ లోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్స్, గ్రీన్ రూం, మొదటి అంతస్తులో ఆర్టీయం, ఫ్రీ ఫంక్షన్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, మూడు మరియు నాలుగు అంతస్తుల్లో ఫ్రీ ఫంక్షన్ హాల్స్, లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్ వాక్ లాబీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వొద్దు

● నిబంధనలకు తూట్లు పోడుస్తున్న పోలీసులు, అధికారులుద ● ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్! ● బాధితులకు అందే పరిహారంలో అలసత్వంతో పాటు చేతివాటం! ● ఉమ్మడి జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులు! ● చోద్యం చూస్తున్న అధికారులు! ● డిబిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేత! ● సానుకూలంగా స్పందించిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య!



**హసన్‌పర్తి, జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పోలీసులు నేరస్తులకు స్టేషన్ బెయిలు ఇవ్వడం వలన కేసులు నీరుగారిపోతున్నాయని బెయిలు ఇవ్వకుండా ఆదేశాలు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హనుమకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు దళిత గిరిజనుల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టవలసిన పోలీసులు ఉన్నతాధికారులు నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు అందవలసిన పరిహారాన్ని సకాలంలో అందించడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని వీటన్నింటి మీద దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రభుత్వంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ప్రముఖ ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, కేయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ప్రజాసంఘాల నాయకులు కాడపాక రాజేందర్, మేడ రంజిత్, బైరపాక ప్రశాంత్, మొలుగురి ఆనందం, బాధితులు జింజపెల్లి సుశీల పరంకుశం, శ్రావ్య, దళిత భూ బాధిత రైతులు పాల్గొన్నారు.

# నాటు సారాయి నిర్మూలనకు కృషి చేయాలి

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**పరకాల, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సారాయి వలన ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, దీని పూర్తి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశరెడ్డి గుడుంబా(నాటు సారాయి) నిర్ములన గురించి, అధికారులతో కలిసి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లో అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ నాగేందర్ రావు, ఏ ఈ ఎస్ మురళీధర్, టాస్క్ ఫోర్స్ సీఐ, పరకాల స్టేషన్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు. జరిగిన కార్యక్రమంలో గుడుంబా కేసులలో ఉన్న ఇద్దరినీ గీసుకొండ తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా సాయంత్రం నాగారం గ్రామ శివారులో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్నచిట్యాల మండలానికి చెందిన అజ్మీరా సుమన్, అజ్మీరా రజిత అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి (20)లీటర్ల గుడుంబా ఒక బైకు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై డి. సులోచన, హెచ్ సి లక్ష్మణ చారి, కానిస్టేబుల్స్ సమ్మయ్య, విజయ్ కుమార్,దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులతో సమావేశం నిర్వహించిన: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

● కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న నవాబుపేట గ్రామ రైతులు

**చిట్యాల, జులై 12( పీసీడబ్ల్యూ న్యూస్):** సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి భూసేకరణపై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతులు భూములను కోల్పోతున్నారని, భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు , సూచనలు తెలుసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఛైర్మన్‌ని కలిసిన 65వ డివిజన్ నాయకులు



**హసన్‌పర్తి, జులై 12(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో నగరి ప్రియతమ్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన 65 వ డివిజన్ అధ్యక్షులు ఎస్సీ సెల్ పోలేపాక అశోక్ మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరమండ్ల రామకృష్ణ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నంది పాక భాస్కర్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి హీరా మహేందర్ హనుమకొండ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్ కాజీపేట మండలం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మంద రమేష్ ఎల్లాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ బషీరాబాగ్ లోని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఆఫీస్ లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా గురువారం జంగా రాఘవ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్, రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, అచ్యుత్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఛైర్మన్ జంగా రాఘువరెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యు న్యూస్):** హైదరాబా ద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసం లో తెలంగాణ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రవర్స్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి కలిసి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. పదవి బాధ్యతలు చెప్పటిన రాఘవ రెడ్డికి మంత్రి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు.

# కలెక్టర్ ప్రావిణ్యను కలిసిన రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నెని రవీందర్ రావు

**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల హన్మకొండ జిల్లా నూతన కలెక్టర్ గా పి. ప్రావిణ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానేని రవీందర్ రావు కు కలెక్టర్ అభినందనలు తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న



**గంగాధర, జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మల్లాపూర్ లో ఇటీవల మన గ్రామం లో మరణించిన కీ"శే " షేక్ మహమ్మద్, కీ"శే " ముద్రకోల వెంకటేశం కీ"శే " తూడి అంజయ్య గార్ల కుటుంబాలను టి. ఎల్. యువసేన అధినేత తూడి లచ్చన్న పరామర్శించి ఒక్కో కుటుంబానికి 25 కేజీ ల బియ్యం 5000/- ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులు లచ్చన్నకు మరియు టి. ఎల్. యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు





**బీర్కూర్, జులై 12(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల యువ నాయకుడు చందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలను తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే నిరుపేదలకు తన వంతు సహాయంగా మనిషికి 5 వేల రూపాయలను అందజేసి మంచి మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేట్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తేజావత్ బెల్లయ్య నాయక్‌ని, శుక్రవారం వారి కార్యాలయం లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుమర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి స్టేట్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో రాష్ట ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు పులి అనిల్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా

**కరీంనగర్ టౌన్, జూలై 12(పీసీ డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోనీ కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నాను నిర్వహించారు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట విద్యార్థులు ధర్నా చేపట్టారు, ప్రభుత్వం బకాయిలు రూ. 8 వేల కోట్లు, రియంబర్స్‌మెంట్ ప్రభుత్వ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, ప్రభుత్వంస్పందించినిధులనువిడుదలచేయాలని డిమాండ్ చేశారు.



## 21న జరుగు మాదిగ శక్తి సదస్సును విజయవంతం చేద్దాం

- రాజ్యాధికారంలో మన వాటాను పొందుదాం




**పెద్దపల్లి, జులై12(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ప్రజలందరు ఆత్మగౌర వంతో జీవించాలనే లక్ష్యంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో నేడు ఒకటి రెండు కులలే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని మిగితా కులాల ప్రజలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తూ సామాజిక న్యాయాన్ని నేటి ప్రభుత్వం తుంగలో తొక్కి ముఖ్యంగా రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామజిక వర్గానికి తీవ్రని నష్టం చేస్తూ ఈ సామజిక వర్గం నుండి ఏ ఒక్కరూ కూడా పార్లమెంటు కు వెళ్లకుండా యావత్తు మాదిగ సామజిక వర్గానికి అన్యాయం చేస్తూ, న్యాయంగా చెందాల్సిన రిజర్వేషన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందకుండా చేయడమే కాకుండా ప్రభుత్వంలో బిసిల ప్రాతినిధ్యం లేకుండా చేసిన విషయం తెల్సిందే. ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పెద్దపల్లి ఎస్సీ, రిజర్వుడు స్థానంగా ఏర్పాటు జరిగిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పనికట్టుకుని మాదిగలకు చెందాల్సిన రిజర్వేషన్లను చెందకుండా చేస్తున్న పరిస్తిలను చూస్తూనే ఉన్నాము. ఈ అనవాయితీ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మాదిగ జాతి అస్తిత్వానికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నాది. కావునా యువకులుగా,మేధావులుగా, ఉద్యమ కారులుగా మనజాతి అస్తిత్వాన్ని కాపాడి డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ గారు రాజ్యాంగ బద్దంగా కల్పించిన రిజర్వేషన్ల ను దక్కించుకొని, మాన్యవార్ కాన్షిరాం గారు చెప్పినట్లు మనమెంతో మనకంత వాటా అని అలాగే రాజ్యాధికారానికి రాని జాతి అంతరించి పోతుంది అన్న మాటలకు అనుగుణంగా రాజ్యాధికారం లో మన వాటాను మనకు దక్కించు కోవాలనే లక్ష్యంతో మదిగా శక్తి పని చేస్తుంది.అందులో భాగంగానే ఈ నెల 21న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మంటపంలోపెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు సామాజిక న్యాయం అనే అంశం పై మాదిగ శక్తి సదస్సుకు మోత్కుపల్లి నర్సింహులు మాజీ మంత్రి వర్యులు గారు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, హై కోర్టు అడ్వకేట్ ఎస్ శరత్ కుమార్ గారు, సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ విఠల్ గార్లు విచ్చేస్తున్నారు వీరు మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై మరియు బీసీ సామజిక వర్గానికి న్యాయంగా రావాల్సిన రాజ్యాధికార వాటా పై, అలాగే నేడు తెలంగాణ నిరుద్యోగులు, యువకులు,విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలాగే నేడు తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై, చిన్న పిల్లలపై నిత్యం ఏదోఒక చోట జరుగుతున్న లైంగిక వేదింపుల పై సుదీర్ఘంగా ప్రసంగిస్తారుకావున బుద్ధి జీవులుగా, విద్యావంతులుగా , మేధావులుగా, ఉద్యమ కారులగా ఈ సదస్సును విజయవంతం చేద్దాం - మెజార్టీ ప్రజలకు న్యాయంగా రావాల్సిన హక్కులను,అధికారాలను భావితరాలకు అందిందాం.మధ్యాహ్నం 12 గంటలకు కమాన్ చౌరస్తా నుండి స్వాగత ర్యాలీ ప్రారంభమై సోషల్ రిఫార్మర్ మాన్యవర్ కాన్షీరాం గారి విగ్రహానికి ముఖ్య అతిధులు పూల మాలలు వేసిన అనంతరం ర్యాలీ అమర్ చంద్ కళ్యాణ మంటపం వరకు సాగును.

## పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికిన ఉపాధ్యాయులు బృందం

**తొర్రూర్ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు కల్మిడిగా కలిసిమెలిసి తన వృత్తి ధర్మాన్ని నిర్వహించటం సర్వసాధారణమే. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పదోన్నతి పొంది మరో పాఠశాలకు బదిలీపై వెళ్తున్నప్పుడు వారితో పాటు పనిచేసే తోటి ఉపాధ్యాయులు కొంత ఆనందం వ్యక్తం చేసినప్పటికీ ఇన్ని రోజులు కలిసి మెలిసి పనిచేసిన వారు మరో ప్రాంతానికి బదిలీపై వెళ్తున్న వారిలో కొంత బాధ మిగిలిపోతుంది. మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని జయంతి కాలనీనాంచారి మడూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పదోన్నతి పొందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఎస్ వీరస్వామి మరో పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ గా వెళ్తున్నారు. మరో ఉపాధ్యాయురాలు ఆర్ .శ్రీదేవి ఎస్ ఏ గా పదోన్నతి పొంది నారు. మరో ఉపాధ్యాయుడు డి. ఏకాంబరం ఈ పాఠశాల నుంచి బదిలీ అయ్యారు. ఒకే పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్నప్పటికీ వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయుడు ప్రసంగిస్తూ ఒకే చోట కొంతకాలం నుండి కల్మిడిగా కలిసిమెలిసి విధులు నిర్వహించినటువంటి మా అందరిలో నుండి ఒక ముగ్గురు బదిలీపై వెళ్తున్న అందుకు ఉపాధ్యాయుల బృందం తోపాటు విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఆనందం వ్యక్తం చేసినప్పటికీ అందరి మదిలో బాధ అనేది పైకి చెప్పుకోలేకుండా ఉండదని అన్నారు. వీరి సన్మాన కార్యక్రమంలో పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులే కాకుండా పూర్వ విద్యార్థులు కూడా తోటి ఉపాధ్యాయులతో కలిసి వారిని ఘన సన్మానం చేశారు. ఏ ఏ పీ సి చైర్ పర్సన్ ఎన్ విజయ మరియు ఉపాధ్యాయుల బృందం అదే పాఠశాలలో ఉద్యమభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులతో పాటు పూర్వపు విద్యార్థులు కూడా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల బృందం వారికి అందిన ఇంతటి గౌరవాన్ని పురస్కరించుకొని మా పై ప్రేమ చూపిన ప్రధానోపాధ్యాయులకు తోటి వచ్చే ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు పూర్వపు విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. విద్యార్థులందరూ పై చదువులకు వెళ్లి గొప్ప పేరు సంపాదించుకొని ఉన్నతమైన చదువుల్లో రాణించాలని కోరారు.



## తెలంగాణ తల్లి విగ్రహాన్ని అమ్ముకున్న చరిత్ర ఈ నగర పాలక సంస్థదే...

- బిఆర్ఎస్ జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మీడియా సెల్ ఇంచార్జ్



**కరీంనగర్, జులై12(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహం ఎర్పాటు చెయ్యకపోతే ఉద్యమకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ నగర నడిబొడ్డులో తెలంగాణ ఉద్యమకారుల ఆద్వర్యంలో ఎర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహన్ని నగర పాలక సంస్థ అధికారులు వన్ టౌన్ ఎదురుగా ఉన్న జంక్షన్ ను అభివృద్ధి పేరుమీద చెప్పపెట్టకుండ తెలంగాణ తల్లి విగ్రహాన్ని అక్కడి నుండి తీసేసి ఇప్పటి వరకు అసలు అ విగ్రహం ఎక్కడ ఉందో చెప్పకుండా దాచిపెట్టారో లేదా అ విగ్రహం ఉందో లేదా లేక నగర పాలక సంస్థ అధికారులు అమ్ముకున్నరో స్పష్టంగా చెప్పకుండా తెలంగాణ తల్లి విగ్రహన్ని అవమాన పరుస్తున్నారని వారు అన్నారు.నగర పాలక సంస్థ అధికారులు చొక్కారావు గారి విగ్రహాన్ని రాత్రి సమయంలో ఎర్పాటు చేసినారు అదే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఎర్పాటు చెయ్యలేదో సమాధానం చెప్పాలి.కరీంనగర్ లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చరిత్ర ఉంది. తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ ఒక గుండెకాయ అయితే, కరీంనగర్ లో జరిగిన ఉద్యమానికి సజీవసాక్షి మన తెలంగాణ తల్లి విగ్రహం.ఈ విగ్రహాన్ని తెలంగాణ ఉద్యమకారులు తమ రక్తా చెమట చుక్కలతో ఎర్పాటు చేసుకున్నారు. దాని నిర్మాణంలో అనేక పోరాటాలు అప్పటి సమైక్య పాలకులతో చేసి పోలిస్ కేసులను సైతం ఎదుర్కొని మరి ఈతెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎర్పాటు చేసుకోవడం జరిగింది.అలాంటి చరిత్ర కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కరీంనగర్ నగర పాలక సంస్థ అధికారులు ఎవ్వరికీ తెలుపకుండా ఇటు బిఆర్ఎస్ పార్టీకి గాని, లేదా తెలంగాణ ఉద్యమకారులకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికిరాత్రే దొంగలవలే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఉన్న చోటునుండి ఎత్తుకుపోయి అమ్ముకున్న చరిత్ర ఈ నగర పాలక సంస్థ కే చెల్లింది. ఇప్పటి వరకు తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉందో చెప్పండి అని నగర పాలక సంస్థ అధికారులను అడుగుతే ఈరోజుకు వారినుండి సమాధానం లేదు. మాజీ పార్లమెంటు సభ్యులు చొక్కా రావు గారి విగ్రహంతో పాటే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కనుక ఎర్పాటు చెయ్యకపోతే తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం అని హెచ్చరించిన బిఆర్ఎస్ జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మీడియా సెల్ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## పిహెచ్‌సిలలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు
- నంది మేడారం పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి,ధర్మారం,జూలై 12:(పిసిడబ్ల్యూ న్యూస్):**పి. హెచ్.సి.లలో ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరినీ పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, చెక్ అప్ 100 శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు వ్యాధుల చికిత్స నిమిత్తం అవసరమైన మందులు, వ్యాధి పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, మేడారం వైద్యాధికారి డాక్టర్ సుష్మీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మార్నేని

**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన హన్మకొండ ప్రముఖ దినపత్రిక విలేకరి దేశిని లక్ష్మీనారాయణ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.., తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్నీ ప్రమర్శించారు. వీరి వెంట స్థానిక రేగొండ మాజీ ఎంపీపీ రవి – లక్ష్మి, దమ్మనపేట మాజీ ఎంపీటీసీ శ్రీధర్,రేగొండ మాజీ ఎంపీటీసి బిక్షపతి, నాయకులు తదితరులు ఉన్నారు.







# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారంచిల్పూర్ మండల కేంద్రంలోని శేషాద్రి నిలయం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిల్పూర్ మండలానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.74లక్షల 8వేల 584 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 26 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.7లక్షల 27 వేల రూపాయల విలువగల చెక్కులను ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ మేనమామగా కల్యాణ లక్ష్మీ పథకంతో ఆదుకుంటానని, 7 లక్షల కోట్ల అప్పులు చేసారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిని ఎక్కడ కూడా అపడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబంలో భాగంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. మచ్చలేని నాయకుడు కడియం శ్రీహరి దారిలోనే మన మందరం నడవాలని అన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే చేరుతున్నాయన్నారు. అమ్మాయిలను బాగా చదివించాలని, పెళ్లి వయసు వచ్చాకే వారికి పెళ్లిలు చేయాలని సూచించారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన ఎంపీ ఫండ్స్ నుంచి నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లా డుతూ.. గత బిఆర్ఎస్ ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏలాంటి నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లనే ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గత 10 ఏళ్ళల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. చిల్పూర్ మండల కేంద్రంలో పలు ముఖ్యమైన రోడ్ల నిర్మాణం తో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించుకోబోతున్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఆగస్టు 15లోపు 2 లక్షల రుణమాఫీ చేయబోతున్నారని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ గోశాలలో చేస్తున్న ఉద్యమానికి మీరిచ్చే సహకారం మరువలేనిది ?



**తొర్రూరు ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తొర్రూర్ పట్టణంలో నెలకొన్ని ఉన్న గోశాలపై గత కొద్ది రోజులుగా ఆవులు పడుతున్న అవస్థలపై టుమారో లేస్తూనే ఉంది. గోశాలలో ఇప్పుడున్న అధ్యక్షులు పెరమాల చక్రపాణి మాజీ అధ్యక్షుడు చెరువాది సత్యనారాయణ గోశాలలోని గోవుల ఇన్సూరెన్స్ డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో పడినట్లుగా వారు నందిని గోశాలను నడుపుతున్నారని ఆరోపిస్తూ నాపై స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. గోశాలలో జరుగుతున్న అసలు విషయాలను ఒకసారి పరిశీలిద్దాం పది సంవత్సరాల క్రితం నాకు రెండు సొంత ఆవులు ఉండేవని వాటి పేరు పార్వతి సీత వాటికి ఒక సంతానం కూడా ఉండేదని అన్నారు నేను హైదరాబాద్ కు వచ్చేటప్పుడు మూడు గోవులను తరలించడం జరిగిందని అన్నారు 13 సంవత్సరాల క్రితం ప్రధాన కార్యదర్శిగా ఉన్న గోశాలలోని కొన్ని గోవులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందన్నారు ఇన్సూరెన్స్ అనేది ఒక రైతుకు రెండు గోవులకు మాత్రమే కలిసి ఇన్సూరెన్స్ చేస్తారని గుర్తు చేశారు ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు గోవులకు ఇన్సూరెన్స్ చేయించానని అట్టి డబ్బులు ఏమయ్యా అని అడుగుతున్నారు ?కరపత్రంలోని 36 ప్రశ్నలకు ప్రస్తుతం గోశాలలో ఉన్న అధ్యక్షత వహిస్తున్న వారు కార్యదర్శి కోశాధికారులు వారి యొక్క క్యాబినెట్ మెంబర్లు పాత క్యాబినెట్లు ప్రజల సమక్షంలో 14వ తేదీ ఆదివారం 10 గంటలకు సమాధానం చెప్పాల్సిందిగా డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ కోరుతున్నారు.

# మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ, లైన్స్ క్లబ్ ఆఫ్ రాయల్స్ శిల్ప-చంద్రకాంత్ కు ఆర్థిక సహాయం అందజేత

**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ, లైన్స్ క్లబ్ ఆఫ్ రాయల్స్ హనుమకొండ సంయుక్తంగా ఇటీవల మృతి చెందిన చంద్రకాంత్ కుటుంబానికి పేదరికంతో ఆర్థికంగా చితికిపోయిన టీవీ నటుడు చంద్రకాంత్ కుటుంబ సభ్యులు భార్య శిల్పా-చంద్రకాంత్ అమ్మని కలసి వాళ్ళ కనీస అవసరాలకు మానవీయ కోణంలో లయన్ సుహాసిని, లక్ష్మీ స్వరూప రూ. 50000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీవీ యాంకర్ రాజేష్, మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న నైన్ పాక ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు



**చిట్యాల, జులై 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం నైన్ పాక ఉన్నత పాఠశాల లో పనిచేసి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్తున్న గురువు లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారని నైన్ పాక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ తెలిపారు. నైన్ పాక ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఆలెటి సాంబయ్య. , క్యాతమ్ శ్రీధర్ మోత్కూరి , వెంగళ శ్రీధర్ సిరిపురం సతీష్, నూకల లింగయ్య ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు వృత్తిరీత్యా వేరే పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. వీరిని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాలకున్న తమ అనుభవాన్ని ఉపాధ్యాయులు పంచుకోవడం జరిగింది. అదేవిధంగా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత ,స్వాతి, విజయశాంతి, పల్లవి, ప్రవీణ్ కుమార్, సుజాత,రమేష్, రాజయ్య,రఘు,శుభాషిణి, ఓదెలు, సి ఆర్ పి తిరుపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓరియంట్ సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మికుల ఎన్నికలు జరపాలి

- ఎన్నికల జరిగే ఐదు సంవత్సరాలైనా కార్మికుల తరపున పోరాటం చేసే కార్మిక నాయకులు కరువు
- చుక్కకు ముక్కకు కార్మికులు అమ్ముడుపోవద్దని పిలుపు
- కర్మాగారం గేట్ ముందు ప్రెస్ మీట్ ఏర్పాటుచేసిన మాజీ కార్మిక నాయకుడు రాముల నాయక్




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ లో గల ఓరియంట్ సిమెంట్ కర్మాగారం లిమిటెడ్ లో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో పర్మినెంట్ కార్మికులు ,కాంట్రాక్ట్ కార్మికులు దొరల పాలనలో అనగదొక్క పడి అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. గతంలో పర్మినెంట్ కార్మిక నాయకుడిగా, కాంట్రాక్ట్ కార్మిక నాయకుడిగా మాజీ ఎమ్మెల్సీ సభాపట్ రాముల నాయక్ ఎన్నికయి యాజమాన్యం గుండెల్లో గూగుల్ లో రేపే విధంగా కార్మికుల పక్షాన నిలబడి అనేక సమస్యలకు పరిష్కారం చూయించిన ఏకైక కార్మిక నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అని కర్మాగారంలోని కార్మికులు ముక్తకంఠంగా ఆయన పేరుని తలుస్తారు. ప్రస్తుతం ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో కార్మికుల్లను యాజమాన్యం వయాభ్రాంతులకు గురి చేస్తున్న విషయాన్ని తెలుసుకుని తిరిగి కార్మిక నాయకుడిగా కార్మికుల పక్షాన నిలబడేందుకు ఎన్నికల కొరకు పోరాటం చేస్తున్నారు. గత రెండు రోజుల నుండి కార్మికులు పడుతున్న అవస్థలను అడిగి తెలుసుకుంటూ శుక్రవారం ఓరియంట్ సిమెంట్ ప్రధాన ద్వారం ఎదురుగా పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికల ప్రస్తావన లేక ఐదు సంవత్సరాలు కావస్తున్నదని అన్నారు ఎన్నికల కమిషనర్ ని త్వరగా ఎన్నికలు జరిపే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రతిసారి ఎన్నికలకు తేదీని దాటవేస్తున్నారని ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఎన్నికల జరిగే విధంగా చర్యలు చేపడతామని వారి పేర్కొన్నట్లు తెలిపారు. కార్మికుల పక్షాన ఉండి పోరాడి కార్మిక నాయకుడు కావాలా లేక చుక్క, ముక్క, సారా, కారా ఇచ్చే కార్మిక నాయకుడు కావాలా మీరే తేల్చుకోవాలని ఈ విషయాన్ని కార్మికులకే వదిలేస్తున్నామని అన్నారు. నాయకుల మాటలు విని మోసపోవద్దని పిలుపునిచ్చారు. ప్రతిసారి దొరల పాలనలో మగ్గుతున్న కార్మికులు వారి మాటలనే నమ్మి మోసపోతున్నారని కార్మికుల పట్ల వారు చేసింది ఏమీ లేదని గతంలో నేను చేసిన పనులే ఉన్నాయి తప్ప కొత్తవి ఏమి అమలు కాలేదని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికల్లో రాముల నాయకుని గెలిపిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్మికులకు 13,500 బోనస్ నుండి 28 వేల రూపాయల బోనస్ కొరకు పోరాటం చేసి ఇప్పించాలని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు 1300 మందికి పిఎఫ్ ఇచ్చిన ఘనత తనది అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒకే పార్టీ కాంగ్రెస్ నుండి ఇద్దరు ఎలా పోటీ చేస్తారని లేవనెత్తిన విలేకరులు ప్రశ్నలకి సమాధానం ఇస్తూ పార్టీలు వేరు కర్మాగారంలో ఎన్నికలు వేరని ఇలాంటి వాటికి పార్టీలతో సంబంధం ఉండడానికి సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో వారి వెంట కొందరు కార్మికులు పాల్గొన్నారు.

# టైమ్ స్క్వేర్ బిల్డింగ్ మాదిరి హైదరాబాద్‌లో టీ స్క్వేర్.. టెండర్లు ఆహ్వానించిన టీజీఐఐసీ

**హైదరాబాద్,జూలై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ లాంటి బిల్డింగ్ మాదిరి హైదరాబాద్‌లోని రాయదుర్గం నాలెడ్జ్ సిటీ సమీపంలో.. టీ స్క్వేర్ పేరుతో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ఆధ్వర్యంలో టీ స్క్వేర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.'ఈ మేరకు టీజీఐఐసీ టెండర్లు ఆహ్వానించింది. మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా టీ స్క్వేర్ నిర్మాణం ఉండాలని నిర్ణయించారు. రోజువారి పనులతో క్షణం తీరిక లేకుండా ఉండే వారికి టీ స్క్వేర్‌లో జరిగే ఈవెంట్లతో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులు భావిస్తున్నారు.





# హనుమకొండలో ట్రాఫిక్ మళ్ళింపు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని అశోక జంక్షన్ నుండి డిస్ట్రిక్ట్ బస్టాండ్ వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మత్తులు నిర్వహించేందుకు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధికారులు నిర్ణయించడంతో నేటి అర్ధరాత్రి నుండి ఆదివారం ఉదయం(14-06-24) వరకు ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంతో ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసి వేయబడుతుందని. కావును బస్టాండ్ కు వెళ్లాలనుకున్న వాహనదారులు ఏసియాన్ మాల్, బాల సముద్రం, హనుకొండ చౌరస్తా నుండి బాలాంజనేయ దేవాలయం మీదుగా డిస్ట్రిక్ట్ బస్టాండ్ కు చేరుకోవాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఓ ప్రకటన లో తెలియజేసారు.

# ఎంపీటీసీకి సన్మానం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది




**రామడుగు, జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని దత్తోజీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎంపీటీసీ కనకం జయ కనకయ్య పదవి విరమణ చేసిన సందర్భంగా వారికి సతి సమేతంగా శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్ జిల్లా అధ్యక్షురాలు రబియా , వి. ఓ. ఏ, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహించాలి : మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్,జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి , సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శుక్రవారం మహంకాళి ఆలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 256 దేవాలయ కమిటీల సభ్యులకు రూ 1.69 కోట్ల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా రెడ్డిలతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.ఈ నెల 21 జరిగే సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ, దేవాదాయ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, హెల్త్, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపకం తదితర శాఖలకు చెందిన అధికారులతో కలిసి శనివారం సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి ప్రతి ఏటా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిమంది భక్తులు వస్తుంటారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, దీపిక, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# హిమాన్షును ఆశీర్వదించిన కేసీఆర్

**హైదరాబాద్,జులై 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తన మనుమడు హిమాన్షును బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో హిమాన్షు పుట్టిన రోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మనుమడిని శతమానంభవతి అంటూ కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు.



# ప్రణీత్ హనుమంతు దెబ్బకు.. హరోంహర ఓటీటీ వాయిదా..!



నవ దళపతి సుధీర్ బాబు హీరోగా.. జ్ఞాన సాగర ద్వారక దర్శకత్వం వహించిన చిత్రం హరోం హర. మాళవిక శర్మ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం గత నెల 14వ తేదీన థియేటర్లలోకి వచ్చింది.సినిమాకు ముందు విడుదల చేసిన టీజర్, పోస్టర్ అన్నీ కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కానీ మిక్స్ టాక్ సొంతం చేసుకుంది ఈ సినిమా. ఇదిలా ఉండగా.. ఈనెల 11వ తేదీన ఆహా , ఈటీవీ విన్ యాప్ లలో స్ట్రీమింగ్ కి రావాల్సి ఉంది.. కానీ సాంకేతికలోపం వల్ల సినిమా స్ట్రీమింగ్ ఆగిపోయింది అనే వార్తలు వినిపించాయి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ యూట్యూబర్ ప్రణీత్ హనుమంత్ వల్లే ఓటీటీ స్ట్రీమింగ్ ఆగిపోయిందని సమాచారం.గత నాలుగు రోజులుగా యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు ఏ రేంజ్ లో వైరల్ అయ్యాడో అందరికీ తెలిసిందే. తండ్రి కూతుళ్ళకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. తప్పుగా దానిని చిత్రీకరిస్తూ.. డిబేట్ పెట్టి మరీ స్నేహితులతో నవ్వుతూ ఎగతాళిగా అసభ్య పదజాలం వాడుతూ రెచ్చిపోయారు.ఈ వీడియో కాస్త హీరో సాయిధరమ్ తేజ్ వరకూ చేరడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం.. చేయడమే కాదు ఆ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తల్లిదండ్రులకు హెచ్చరిక జారీ చేస్తూ.. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులకు, డిప్యూటీ ముఖ్యమంత్రులకు ఇలాంటి సోషల్ మీడియా మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ మేరకు తెలంగాణ పోలీస్ యంత్రాంగం అతడిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలోని ఇలాంటి వ్యక్తి తమ సినిమాలో ఉన్నాడని తెలిస్తే ఎవరు చూడరని.. తమకు చెడ్డ పేరు వస్తుందని ఆలోచించిన నిర్మాతలు.. అతడు చేసిన సన్నివేశాలను సినిమా నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే సినిమాలో అతడి సన్నివేశాలను తీసేసి ఆ తర్వాత సినిమాను ఆహా , ఈటీవీ విన్ యాప్ లలో స్ట్రీమింగ్ చేయబోతున్నారని సమాచారం.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై.. సుమంత్ జి నాయుడు.. నిర్మించిన ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కి సిద్ధం కానుంది. ఏదేమైనా ఇలాంటి మానవ మృగాలకు కఠిన శిక్ష పడాలి.. అని అటు సెలబ్రిటీలు, రాష్ట్రాల ప్రజలు కూడా కోరుకున్నారు.. అందులో భాగంగానే అతడిని పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. మొత్తానికి అయితే అతడు నటించిన సన్నివేశాలను కూడా సినిమా నుంచి తొలగించబోతున్నట్లు తెలుస్తోంది.అందుకే హరోంహర ఓటిటి వాయిదా పడినట్లు సమాచారం.



# పాపం షాలిని.. ఇప్పటికి అర్జున్ రెడ్డి బ్యూటీగానే సర్వే.! నో ఆఫర్స్..



పాత్ బ్రేకింగ్‌తో ఎంట్రీ ఇవ్వడం మ్యాటర్ కాదు.. అది మన కెరీర్‌కు ఎంతవరకు యూజ్ అయిందనేది మ్యాటర్. ఆఫర్స్ రానపుడు.. అవకాశాల వేటల వెనకబడినపుడు ఏ తో ఎంట్రీ ఇచ్చినా వృథానే.ఇక్కడ ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. సెన్సేషనల్ తో ఎంట్రీ ఇచ్చినా.. సింగిల్ ఆఫర్ కోసం వేచి చూస్తున్న ఆ బ్యూటీ ఎవరో తెలుసా..? కొందరు హీరోయిన్లు ఎన్ని లు చేసినా మొదటి ముద్ర మాత్రం అలాగే ఉండిపోతుంది. అలాంటి బ్యూటీనే షాలిని పాండే.పాత్ బ్రేకింగ్ తో ఎంట్రీ ఇవ్వడం మ్యాటర్ కాదు.. అది మన కెరీర్‌కు ఎంతవరకు యూజ్ అయిందనేది మ్యాటర్. ఆఫర్స్ రానపుడు.. అవకాశాల వేటల వెనకబడినపుడు ఏ తో ఎంట్రీ ఇచ్చినా వృథానే. ఇక్కడ ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది.సెన్సేషనల్ తో ఎంట్రీ ఇచ్చినా.. సింగిల్ ఆఫర్ కోసం వేచి చూస్తున్న ఆ బ్యూటీ ఎవరో తెలుసా..? కొందరు హీరోయిన్లు ఎన్ని లు చేసినా మొదటి ముద్ర మాత్రం అలాగే ఉండిపోతుంది. అలాంటి బ్యూటీనే షాలిని పాండే.థియేటర్ ఆర్టిస్ట్ కావడంతో చిన్న చిన్న ఎక్స్‌ప్రెషన్స్ కూడా అద్భుతంగా పలికిస్తారు ఈ బ్యూటీ. అర్జున్ రెడ్డి తో టాలీవుడ్‌కు పరిచయమైన షాలిని.. ఆ తర్వాత ఆ రేంజ్ మ్యాజిక్ చేయడంలో ఫెయిల్ అయ్యారు.అర్జున్ రెడ్డి తర్వాత విజయ్ దేవరకొండ రేంజ్ మారిపోయింది. హిట్టు ఫ్లాపులతో పనిలేకుండా ఈయన యూత్ ఐకాన్ అయిపోయారు. ఇప్పటికీ అదే ఇమేజ్ రౌడీ బాయ్‌కు బాగా హెల్ప్ అవుతుంది. అలాగే సందీప్ రెడ్డి వంగా సైతం పాన్ ఇండియన్ డైరెక్టర్ అయిపోయారు.కానీ అర్జున్ రెడ్డిలో నటించిన షాలిని పాండేకు మాత్రం ఆ ఇమేజ్ అంతగా వర్కవుట్ అవ్వలేదు. అర్జున్ రెడ్డి తర్వాత మహానటి, ఎన్టీఆర్ కథానాయకుడు లాంటి లు చేసారు షాలిని పాండే. అలాగే 118, ఇద్దరి లోకం ఒకటే ల్లో హీరోయిన్‌గా నటించారు.కానీ వీటిలో ఏ ఒక్కటి కూడా షాలిని పాండే కెరీర్‌కి హెల్ప్ అవ్వలేదు. హిందీలోనూ అడపా దడపా ఆఫర్స్‌తోనే నెట్టుకొస్తున్నారు అర్జున్ రెడ్డి బ్యూటీ. ప్రస్తుతం అవకాశాల కోసం గ్లామర్ షో చేయడం తప్ప మరో ఆప్షనే లేకుండా పోయింది ఈ భామకు.అందుకే ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో కొత్త కొత్త ఫోటోషూట్స్ చేస్తూనే ఉంటారు షాలిని. తాజాగా మరోసారి ఇదే చేసారు ఈ భామ. షాలిని కొత్త ఫోటోషూట్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వస్తుంది. మొత్తానికి చూడాలిక.. షాలిని దశ మార్చేసే ఎప్పటికి వస్తుందో..?

# మెగాస్టార్‌తో సమంత.. ఇదెక్కడి ట్విస్ట్ అంటున్న ఫ్యాన్స్

కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చేమో గానీ రావడం మాత్రం పక్కా.. ఈ డైలాగ్ పవన్ కళ్యాణ్‌దే అయినా ఇప్పుడు వాడుకుంటున్నది మాత్రం సమంత. చాలా రోజులుగా లకు దూరంగా ఉన్న స్యామ్..ఏకంగా మెగాస్టార్ తోనే కమ్ బ్యాక్ ఇస్తున్నారు. పైగా తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడికే లైఫ్ ఇచ్చేందుకు వచ్చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇంతకీ ఏంటా కాంబినేషన్..? ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. కనీసం నెక్ట్స్ ప్రాజెక్ట్ ఏంటో కూడా చెప్పలేదు. ఒప్పుకున్న వరకు పూర్తి చేసి.. హెల్త్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ.కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చేమో గానీ రావడం మాత్రం పక్కా.. ఈ డైలాగ్ పవన్ కళ్యాణ్‌దే అయినా ఇప్పుడు వాడుకుంటున్నది మాత్రం సమంత. చాలా రోజులుగా లకు దూరంగా ఉన్న స్యామ్.. ఏకంగా మెగాస్టార్ తోనే కమ్ బ్యాక్ ఇస్తున్నారు. పైగా తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడికే లైఫ్ ఇచ్చేందుకు వచ్చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇంతకీ ఏంటా కాంబినేషన్..?ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. కనీసం నెక్ట్స్ ప్రాజెక్ట్ ఏంటో కూడా చెప్పలేదు. ఒప్పుకున్న వరకు పూర్తి చేసి.. హెల్త్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ. పైగా ఈ మధ్యే సద్గురు ఆశ్రమానికి వెళ్లి ఆధ్యాత్మిక చింతనలో కనిపించారు.ఈమె తీరు చూసాక.. ఇప్పట్లో లు చేయడం కష్టమే అనుకున్నారు కానీ అంతలోనే కొత్త కు ఓకే చెప్పారు స్యామ్. కొన్ని రోజులుగా కేవలం యాడ్స్ మాత్రమే చేస్తున్నారు సమంత. అది కూడా సౌత్ కాదు.. బాలీవుడ్ నటులతోనే కమర్షియల్స్‌లో నటిస్తున్నారు.అయితే చాలా నెలల తర్వాత తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడి కోసం సౌత్ ఓకే చేసారు సమంత. ఏ మాయ చేసావే, ఎటో వెళ్లిపోయింది మనసు లాంటి ల తర్వాత గౌతమ్ మీనన్‌తో చేస్తున్నారు స్యామ్.మమ్ముట్టి హీరోగా గౌతమ్ మీనన్ ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో సమంత హీరోయిన్‌గా నటిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. సమంత, మమ్ముట్టి జాయిన్ కానున్నారు. ఈ తోనే మలయాళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు సమంత. ఎవరి కోసం ఈ సైన్ చేసినా.. సమంత మళ్లీ ల్లోకి కమ్ బ్యాక్ ఇస్తుండటంతో ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్.

# సాయి పల్లవి కొత్త రికార్డు.. రెండేళ్లలో నాలుగు ఫిలింఫేర్..

లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి చేసిన సినిమాలు కంటే ఆమె అందుకున్న అభిమానం, అవార్డులు ఎక్కువ అనే చెప్పాలి. అందరి హీరోయిన్స్ లా కమర్షియల్ సినిమాలను ఎంచుకోకుండా, తనకి నచ్చిన కాన్సెప్ట్ ఓరియంటెడ్ కథలను మాత్రమే ఎంచుకొని చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తుంటారు.ఇక ఆ సినిమాలతోనే ఎన్నో అవార్డులు రివార్డులు అందుకొని కొత్త రికార్డులు సృష్టిస్తుంటారు. తాజాగా సాయి పల్లవి ఓ కొత్త రికార్డుని అందుకున్నారు.రెండేళ్లలో నాలుగు ఫిలింఫేర్ అవార్డులను అందుకొని వారేవా అనిపించారు. సౌత్ ఫిలింఫేర్ అవార్డుల్లో గత ఏడాది.. లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్ సినిమాలకు గాను బెస్ట్ యాక్ట్రెస్ అవార్డును అందుకున్నారు. ఇక ఈ ఏడాది కూడా రెండు సినిమాలకు కూడా రెండు అవార్డులను దక్కించుకున్నారు. విమర్శల ప్రశంసలు అందుకున్న గార్గి, విరాటపర్వం సినిమాలకు గాను సాయి పల్లవి ఈ ఏడాది సౌత్ ఫిలింఫేర్ బెస్ట్ యాక్ట్రెస్ అవార్డును అందుకున్నారు.ఇలా వరుసగా రెండేళ్లలో నాలుగు ఫిలింఫేర్ అవార్డులను అందుకున్న నటిగా సాయి పల్లవి కొత్త రికార్డు సృష్టించింది. ఇక ఈ ఫిలింఫేర్ పై సాయి పల్లవి ఫ్యాన్స్ రియాక్ట్ అవుతూ.. ఈ ఏడాది ప్రకటించబోయే నేషనల్ అవార్డుల్లో కూడా గార్గి సినిమాకు గాను సాయి పల్లవి అవార్డుని అందుకుంటుందని తమ అంచనాలను చెబుతున్నారు. మరి సాయి పల్లవి ఖాతాలోకి నేషనల్ అవార్డు కూడా వచ్చి చేరు తుందేమో చూడాలి.ఇక సాయి పల్లవి సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తమిళంలో శివ కార్తికేయన్ తో ఓ సినిమా, తెలుగులో నాగచైతన్యతో ఓ సినిమా, హిందీలో రణ్‌బీర్ కపూర్ తో ఓ సినిమా, ఆమిర్ ఖాన్ వారసుడుతో ఓ సినిమా చేస్తున్నారు.



# రవాణి సంగీతంతో రానున్న ఇండియా ఫైల్స్.. కల్చరల్ డిఎన్ఏ పై మొట్టమొదటి సినిమా!




బొమ్మకు మురళి దర్శకత్వంలో..బొమ్మకు క్రియేషన్స్ బ్యానర్ పై.. బొమ్మకు హిమమాల సమర్పణలో వస్తోంద సినిమా ఇండియా ఫైల్స్. మన దేశంలోనే కల్చరల్ డి ఏన్ ఏ మీద తెరకెక్కుతున్న మొట్టమొదటి ఇదే.ప్రముఖ రాజకీయ నాయకుడు అద్దంకి దయాకర్ చిత్రంలో ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఆయనతో పాటు ఈ సినిమాలో ఎంతోమంది అలనాటి నటీనటులు కూడా కనిపించి అలరించనున్నారు. శుభలేక సుధాకర్, సితార, మక్రంద్ దేశ్ పాండే, రవి ప్రకాష్, ఇంద్రజ, సుమన్, హిమజ, జీవన్ కుమార్, సహస్ర వంటి తదితరులు నటిస్తుండగా.. ఈ సినిమాకి ఆస్కార్ అవార్డు గ్రహీత యం యం కీరవాణి సంగీతం అందిస్తుండటం విశేషం.ఈ చిత్రం ఆడియో రిలీజ్ ఈవెంట్ను.. బుధవారం రాత్రి హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ ఘనంగా నిర్వహించారు. కాగా ఈ ఈవెంట్ కు తెలంగాణరాష్ట్ర సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ ని అభినందించి, వారికి తన విషెస్ ను తెలియజేసారు.ఈ సందర్భంగా.. ఈ ఈవెంట్లో..మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ – తాను సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయినదగ్గర నుంచి కొంతమంది హీరోలు, దర్శకులు సినిమా ఫంక్షన్ లకి పిలిచినప్పటికీ.. తాను తనకు టైం లేకపోవడం వల్ల అటెండ్ కాలేదని.. అయితే అద్దంకి దయాకర్ వచ్చి 10 వ తేదీ నువ్వు ప్రసాద్ ల్యాబ్ కి రావాలి అని చెప్పగానే తాను సరే అన్నానని చెప్పుకొచ్చారు.. 'కీరవాణి సార్ గారు కూడా వస్తున్నారు అని చెప్పడంతో నాకు చాలా సంతోషం వేసింది' అని తెలియజేశారు. ప్రముఖ హీరో సుమన్ గారితో.. తనకున్న అలనాటి అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ చిత్రం హీరో అద్దంకి దయాకర్ గురించి మాట్లాడుతూ.., ఆయన నటన చూడలేదు కానీ, ఆయనకు ప్రతి సబ్జెక్ట్ అండ్ ప్రతి సమస్య పట్ల చాలా అవగాహన ఉంది అని తెలిపారు.ప్రస్తుత సమాజానికి ఇండియా ఫైల్స్ లాంటి సినిమా చాలా ముఖ్యమని.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలే మూలాలుగా తెరకెక్కిన ఈ చిత్రం పెద్ద హిట్టు కావాలని కోరుకుంటున్నా అని అన్నారు.ఇక ఆ తర్వాత మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి గారు మాట్లాడుతూ .. ఈ సినిమాలోని తిరిగి చూడు పాట యొక్క గొప్పదనాన్ని, గద్దర్ గారితో తన పరిచయం గురించి కొన్ని విశేషాలు పంచుకున్నారు.. గద్దర్ గారు పాడి ఆడి నటించిన పాటకి తాను మ్యూజిక్ అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఇక ఈ సినిమా కథానాయకుడు డాక్టర్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. ' నేను ఈ చిత్రానికి హీరో చేయడానికి అవకాశం కల్పించిన బొమ్మకు మురళి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా వచ్చిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి చాలా థాంక్స్. ఈ సినిమా పాటలు కోమటిరెడ్డి గారికి బాగా నచ్చాయి. నేను కోమటిరెడ్డి అన్న గురించి ఒక తప్పుడు మాట మాట్లాడిన.. రోజు మా గద్దర్ అన్న వెంటనే నన్ను తీసుకోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్న.. ఇంటికి తీసుకెళ్లి నీ పెద్దన్న లాంటోడు అని చెప్పాడు. ఇరు రాష్ట్రాల సినిమా ఇండస్ట్రీ ని.. ఇంకో మెట్టు ఎక్కించాలి అనే తాపత్రయంతో ఉన్నారు మన కోమటిరెడ్డి అన్న' అని చెప్పుకొచ్చారు.